# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 05.09.2025 | 24 క్యారెట్లు 10,685.00 | కిలో వెండి 1,36,900 | 29 °C | సంపుటి:3 | సంచిక:248

www.vishalabharati.com


## ప్రియుడి కోసం భర్తను, కూతుర్ని చంపేసింది




- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణం
- వివరాలను ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు
- ఒడితల గ్రామానికి చెందిన కష్టుల వర్షిణి



# యూరియాపై కేంద్రం నిర్లక్ష్యం

- రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగు పనులు
- యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు
- దిగుబడి తగ్గుతుందని అన్నదాతలు ఆందోళన
- యూరియా కోసం పాట్లు పడుతున్నారు
- మిడ్జిల్ మండల కేంద్రంలోని యూరియా కోసం క్యూ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు
- కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదని ఆగ్రహం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ తరుణంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా లేకపోతే సాగు కష్టమని, దిగుబడి తగ్గుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం అనేక పాట్లు పడుతున్నారు. యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రోడ్లపై బారులు తీస్తున్నారు. అయితే యూరియా కొరత విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో



# సీఎం భరోసా..!

- భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే
- పలు జిల్లాలు వరదలకు గురయ్యాయి
- కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది
- వందలాది కుటుంబాలు ఇళ్ళు కోల్పోయాయి
- పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు
- పంట నష్టానికి సరైన పరిహారం అందుతుంది
- ప్రభుత్వం మీ వెంటే ఉంది, ఎవరినీ వదిలిపెట్టం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. దీని కారణంగా పలు జిల్లాలు వరదలకు గురయ్యాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. గ్రామాలు నీట మునిగాయి. వందలాది కుటుంబాలు ఇళ్ళు కోల్పోయాయి. పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కామారెడ్డికి వెళ్లారు. తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చేరుకున్న ఆయన.. వరద బాధితులను కలుసుకుని పరామర్శించారు. వరదల సమయంలో బలహీనంగా మారిన లింగంపల్లికుర్దు ఆర్ అండ్ బి బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కూడా ఆయన సందర్శించారు. ఇది కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకూడదని.. శాశ్వత పరిష్కారం కోసం పటిష్ట ప్రణాళికలు రూపొందించాలనే ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.

2 లో



# రూ. 51 లక్షలు పలికిన గణేశుడి లడ్డూ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
వినాయకుడి పండుగ అంటే అందరికీ గుర్తుకొచ్చేది భారీ గణపతి విగ్రహాలతో పాటు లడ్డూ వేలం పాటలు కూడా. తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, గణేశుడి లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్దాల చరిత్ర. అయితే గత కొన్నేళ్లుగా

మిగతా 2 లో

- మైహోమ్ భుజాలో గణేశుడి లడ్డూ వేలం
- అంచనాలకు మించి ధర పలికింది
- ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి
- ఏకంగా రూ.51,77,777కు దక్కించుకున్నారు
- గతేడాది ఇదే లడ్డూ రూ.29 లక్షలు పలికింది
- ఆ వేలంలో కూడా ఇతడే దక్కించుకున్నాడు
- గత కొన్నేళ్లుగా ఆదాయాన్ని సేకరిస్తోంది



# కవిత వెనుక సీఎం

బీఆర్ఎస్, కవిత మధ్య మాటల యుద్ధం

- అంతర్గత సంక్షోభానికి కారణం ఆ ఒక్కరే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపణలు
- రేవంత్ రెడ్డి రాజకీయ పన్నాగంలో భాగమే
- కవితకు సీఎం రేవంత్ రెడ్డి సాయం
- కాంగ్రెస్ బలపడేలా వ్యూహం పన్నారు
- ఇది ఓ రహస్య రాజకీయ ఆపరేషన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
బీఆర్ఎస్ నేతలు, పార్టీని వీడిన కవిత వర్గం మధ్య ఇప్పుడు మాటల యుద్ధం సాగుతోంది. ఈ రెండు వర్గాలు ఈ అంతర్గత సంక్షోభానికి కారణం ఆ ఒక్కరేనంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఆ ఒక్కరు ఎవరో తెలుసా? బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక ఉన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని, పార్టీని చీల్చడానికి

మిగతా 2 లో

# బీఆర్ఎస్ కోటకు గండి..!

- బీఆర్ఎస్ పార్టీలో రేగిన అంతర్గత చిచ్చు
- కాంగ్రెస్, బీజేపీకి ప్లస్ అయ్యే అవకాశాలు
- ఈ పరిస్థితిని బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుంది
- కవితకు కూడా ఇది అనుకూల అంశమే
- పార్టీలోనే ఉంటూ నేతలపైనే విమర్శలు
- బీఆర్ఎస్ నుంచి కౌంటర్లు పడటం ఖాయం
- కవిత విషయంలో కేటీఆర్ మొదటి నుంచి సైలెంట్



విశాలభారతి, స్టేట్ బ్యూరో: సాధారణంగా రాజకీయ పార్టీలన్నీ కుటుంబం, వారసత్వ ప్రాతిపదికలపై ఉంటాయి. వాటిలో ఎప్పుడోకప్పుడు ఫ్యామిలీ గొడవలు కామన్. బీఆర్ఎస్ పార్టీలో కవిత ద్వారా వచ్చిన చిచ్చు.. ఒక టెన్షన్ తీర్చేసింది. కానీ కొత్త టెన్షన్‌ని తెరపైకి తెచ్చింది. ప్రత్యర్థి పార్టీలో అంతర్గత చిచ్చు ఉంటే.. అది మిగతా పార్టీలకు ప్లస్ అవ్వగలదు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీలో రేగిన అంతర్గత చిచ్చు.. ఇటు కాంగ్రెస్, అటు బీజేపీకి ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఐతే.. ఈ పరిస్థితిని బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుంది అనే దాన్ని బట్టీ.. ఈ ఫలితం ఉంటుంది. ఒక విషయంలో కవిత.. బీఆర్ఎస్ పార్టీకి

... మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
05.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



# శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**మునుగోడు, విశాలభారతి:** జక్కల వారి గూడెంలో గురువారం 9. వ రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కల శ్రీను మాజీ వార్డ్ నెంబర్ దోటి రమేష్ రావుల శ్రీను గౌడ్ దోటి మహేష్ కొమ్ము సైదులు జక్కల అశోక్ జక్కల స్వామి జక్కల మల్లేష్ శివ గణేష్ యూత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**

చౌటుప్పల్, విశాలభారతి: అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కాటమయ్య గుడి వద్ద శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమమును బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్ తో పాల్గొని ప్రారంభించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో శ్రీరామ యువసేన అధ్యక్షులు కిన్నె రవి,యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్,వర్కాల రవి గౌడ్, తుమ్మల నాగరాజు రెడ్డి, బొడ్డులూరి గంగాధర్-వాణి మరియు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీఎం భరోసా..!

భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా ఉండేందుకు బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ మాదిరి నిర్మాణాలు చేయగలమా అనే అంశంపై సవివరంగా అధ్యయనం చేయాలని సూచించారు. శాశ్వత ప్రణాళికలతోనే గ్రామీణ ప్రజలు భద్రతగా జీవించగలరని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన ఆయనకు వారు తమ ఇబ్బందులను ఆవేదనతో వివరించారు.

పొలాల్లో ఇసుక మట్టిపాలైపోయినట్లు, వరదల వల్ల పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని, గృహాలు కూడా మునిగిపోయి జీవనోపాధి దెబ్బతిన్నదని తెలిపారు. బాధాకర పరిస్థితిని విన్న సీఎం ప్రజలను ఓదార్చారు. 'ప్రభుత్వం మీ వెంటే ఉంది. ఎవరినీ వదిలిపెట్టం. పంట నష్టానికి సరైన పరిహారం అందుతుంది. ఇళ్ళు కోల్పోయిన వారికి నివాసం కల్పిస్తాం. పొలాల్లో పేరుకుపోయిన ఇసుకను తొలగించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాం' అని భరోసా ఇచ్చారు. వరదల ప్రభావం ఇరిగేషన్ ప్రాజెక్టులపైనా పడింది. ముఖ్యంగా మైనర్, మేజర్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. అయితే పోచారం ప్రాజెక్టు భీకర వరదను తట్టుకుని నిలబడటంతో పెద్ద నష్టం తప్పిందని సీఎం పేర్కొన్నారు. తక్షణం మరమ్మతులు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని సీఎం అధికారులను ఆదేశించారు.

"ఇది వందేళ్లలో చూడని వరద. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచే వాడే నిజమైన నాయకుడు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారు. ఇకపై ప్రతి సమస్యకు శాశ్వత

- భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే
- పలు జిల్లాలు వరదలకు గురయ్యాయి
- కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది
- వందలాది కుటుంబాలు ఇళ్ళు కోల్పోయాయి
- పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు
- పంట నష్టానికి సరైన పరిహారం అందుతుంది
- ప్రభుత్వం మీ వెంటే ఉంది, ఎవరినీ వదిలిపెట్టం

పరిష్కారం చూపుతాం. అన్ని రకాల రోడ్లు, ప్రాజెక్టులు మరమ్మతు అవుతాయి. వ్యవసాయదారుల కష్టానికి తగిన పంటనష్టం పరిహారం ఇస్తాం. బాధిత కుటుంబాలు



కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక సమర్పించాలి. బాధలు తీరే వరకు మా సహాయం ఆగదు" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్శనతో బాధితులు కొంత ధైర్యం పొందారు. ఇప్పటి వరకు తమను ప్రభుత్వం పట్టించుకోలేదని.. ఎవరూ పరామర్శకు కూడా రాలేదని బాధపడిన వారికి సీఎం భరోసాతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు సీఎం రేవంత్.

వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్ తోపాటు స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు.

మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు.

# యూరియాపై కేంద్రం నిర్లక్ష్యం



తాజాగా మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులు యూరియా కోసం క్యూ కట్టారు. ఈ క్రమంలో నిర్వాహకులతో అన్నదాతలు ఒక్కసారిగా వాగ్వాదానికి దిగారు. యూరియా కోసం ఉన్న రైతులకు యూరియా ఇవ్వకుండా తెల్లవారుజామున వచ్చిన రైతులకు యూరియా ఇచ్చారని అధికారుల తీరు పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాట్లు వేసి నెలలు గడుస్తున్నా యూరియా దొరక్కపోవడంతో సాగు చేసిన పంట ఎదుగుదలకు రాకుండా అక్కడే నిలిచిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం యూరియాను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయడంలో అలసత్వం ప్రదర్శించిందని అందువల్లనే రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. దాని ప్రభావం తెలంగాణపైనా పడిందని అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. జులై, ఆగస్టులో రావాల్సిన యూరియా ఇంకా పూర్తిగా రాలేదన్నారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి నడ్డాకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే యూరియా కష్టాలు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ నెలాఖరు కల్లా 2.8 లక్షల టన్నుల యూరియా కోరుతున్నట్లు తెలిపారు.

అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ అధ్యక్షతన జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చేనేత, వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ లేకుండా చేయాలని కోరబోతున్నట్లు తెలిపారు. ఇటీవల సంభవించిన వరదలకు సంబంధించిన పరిహారం, గతేడాది ప్రకటించిన పంట, ఆస్తి నష్టం పరిహారం విషయాన్ని కేంద్రాన్ని కోరనున్నట్లు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రియుడి కోసం భర్తను, కూతుర్ని చంపేసింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రియుడి మోజులో పడి భర్తను, కన్నబిడ్డను హతమార్చింది ఓ ఇల్లాలు. మూడు నెలల వ్యవధిలో భర్తను, కన్న బిడ్డను హతమార్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలను ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు. ఆగస్టు 28వ తేదీన కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన అటవీ ప్రాంతంలో యువతి మృతదేహం పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం రాగా సంఘటన స్థలానికి వెళ్ళిన పోలీసులు ఆ మృతదేహం చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పుల వర్షిణి గా గుర్తించారు. ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

ఈ కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆమె తల్లి కవిత పైన అనుమానం వచ్చిన పోలీసులు ఆ దిశగా కేసులో దర్యాప్తు జరిపారు. ఈనెల రెండవ తేదీన తల్లి కవిత, ఆమె ప్రియుడు రాజ్ కుమార్ పోలీసులకు పట్టుబడ్డారు. ఇక విచారణలో వీరు చెప్పిన విషయాలు విని పోలీసులు విస్తుపోయారు. కుమారస్వామి మొదటి భార్య చనిపోవడంతో మల్హర్ మండలం కొయ్యూరు కు చెందిన కవితను 24 ఏళ్ల క్రితం రెండవ పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె ఇటీవల ప్రేమ వివాహం చేసుకోగా, పెద్ద కుమార్తె ఇంట్లోనే ఉంటుంది. కుమారస్వామి గత ఐదేళ్లుగా పక్షవాతంతో మంచం లోనే ఉంటున్నారు. ఈ క్రమంలో కవిత అదే గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అనే యువకుడి మోజులో పడింది.

ఇక ఈ విషయం ఇంట్లో తెలిసి ఇంట్లో తరచూ




గొడవలు అవుతున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించి తన ప్రియుడితో కలిసి జూన్ 25వ తేదీన పడుకుని ఉన్న కుమారస్వామిని గొంతు నులిమి హత్య చేశారు. ఆపై అతను అనారోగ్యంతో చనిపోయాడని చిత్రీకరించారు ఇక తల్లి తండ్రిని హత్య చేసిన విషయం కుమార్తె వర్షిణికి తెలియడంతో ఆమెని కూడా హత్య చేయాలని నిర్ణయించుకున్నారు.

ఆగస్టు 3వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వర్షిణిని కవిత ఆమె ప్రియుడు రాజ్ కుమార్ ఊపిరి ఆడకుండా చేసి హతమార్చారు. ఆపై మృతదేహాన్ని సంచిలో వేసి ఇంటి వెనకాల చెట్ల పొదల్లో దాచిపెట్టారు. ఆ తర్వాత గ్రామ శివారులోని పొదల్లో పడేశారు. ఇక మృతదేహం దుర్వాసన వస్తున్న క్రమంలో 25వ తేదీ కాటారం వైపుకు తీసుకెళ్ళి అడవిలో పడేసి వెళ్లారు. పోలీసుల దృష్టి మరల్చడం కోసం అక్కడేదో క్షుద్ర పూజలు చేస్తున్నట్టు ఆడవాళ్లు వదిలి వెళ్లారు. తల్లి పై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా జంట హత్యల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రియుడు కోసం భర్తను, కన్నబిడ్డను దారుణంగా హతమార్చింది.

# రూ. 51 లక్షలు పలికిన గణేశుడి లడ్డూ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా రాయదుర్గంలో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది.

**రాయదుర్గం లడ్డూ రికార్డు ధర...**

హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో ఉన్న మైహోమ్ భుజాలో గణేశుడి లడ్డూ వేలంలో అంచనాలకు మించి ధర పలికింది. ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి ఈ లడ్డూను ఏకంగా రూ.51,77,777కు దక్కించుకున్నారు. ఇది అత్యంత భారీ మొత్తం. గత ఏడాది ఇదే లడ్డూ రూ.29 లక్షలు పలికింది. ఆ వేలంలో కూడా గణేష్ అనే వ్యక్తే లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈసారి గత రికార్డును దాదాపు రెట్టింపు చేసి, కొత్త రికార్డును నెలకొల్పారు. 2024లో రూ. 29 లక్షలు పలకగా.. 2023లో 25.50 లక్షలు పలికింది. 2023లో చిరంజీవి గౌడ్ అనే వ్యాపారవేత్త దక్కించుకున్నారు. 2022లో రూ. 20.50 లక్షల ధరకు వ్యాపారవేత్త సత్తిబాబు దక్కించుకున్నారు.

**చరిత్రలో బాలాపూర్ లడ్డూ...**

బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంపాట దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంగతి తెలిసిందే. ఇది కొన్ని లక్షలు, కోట్ల రూపాయల ధర పలకడం మనం చూశాం. గత ఏడాది బాలాపూర్ లడ్డూ దాదాపు రూ.25 లక్షలు పలికింది. అయితే, రాయదుర్గం లడ్డూ దాని రికార్డును అధిగమించి, ఈ సంవత్సరం అత్యధిక ధర పలికిన లడ్డూగా నిలిచింది. భక్తులు లడ్డూను దక్కించుకోవడానికి ఇంత భారీ మొత్తాలు ఖర్చు చేయడానికి కారణం, అది తమకు అదృష్టం, శ్రేయస్సు, మంచి ఆరోగ్యాన్ని తెస్తుందని నమ్మడమే.

గణేశ్ ఉత్సవాలు కేవలం భక్తి, ఆరాధనతో పాటు ఇలాంటి ఆసక్తికరమైన సంప్రదాయాలకు వేదికగా నిలుస్తున్నాయి. రికార్డు ధరలు పలికిన ఈ లడ్డూ వేలంపాటలు, ఉత్సవాలకు మరింత ప్రాధాన్యతను, కవరేజీని తీసుకువస్తున్నాయి. బాలాపూర్‌కు పోటీగా ఇప్పుడు రాయదుర్గం లడ్డూ కూడా నిలిచింది. ఇది భవిష్యత్తులో మరింత ఎక్కువ ధర పలకవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ వేలంపాటల ద్వారా వచ్చే డబ్బును వినాయక ఉత్సవాల నిర్వహణకు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తారు.

ఐటీకారిడార్ లో ఉండే.. మైహోంభూజా హైదరాబాద్‌లోని ఉండే అత్యంత ఖరీదైన హౌసింగ్ సొసైటీల్లో ఒకటిగా భావిస్తారు. సెలబ్రిటీలు,ధనవంతులు, పారిశ్రామికవేత్తలు, సినీరంగానికి చెందిన వారు, రాజకీయ నేతలు ఇందులో నివాసం ఉంటారు. అందుకే వారికి డబ్బులు పెద్ద విషయం కాదని..గణేష్ లడ్డూ దక్కించుకునేందుకు పోటీ పడతారని భావిస్తున్నారు. మైహోంభూజా లడ్డూ వేలం హైదరాబాద్‌లోని గణేశ్ చతుర్థి ఉత్సవాలలో సంప్రదాయంగా మారింది. ఈ వేలం గత కొన్నేళ్లుగా గణనీయమైన ఆదాయాన్ని సేకరిస్తోంది. 2022లో ఈ లడ్డూ రూ.25.50

- మైహోమ్ భుజాలో గణేశుడి లడ్డూ వేలం
- అంచనాలకు మించి ధర పలికింది
- ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి
- ఏకంగా రూ.51,77,777కు దక్కించుకున్నారు

లక్షలకు వేలం వేయగా, 2024లో రూ.29 లక్షలకు చేరుకుంది. ఈ వేలం హైదరాబాద్‌లోని బాలాపూర్, ఖైరతాబాద్, బండ్లగూడ లడ్డూ వేలాలతో పోటీపడుతూ, రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన గణేశ్ లడ్డూ వేలాలలో ఒకటిగా నిలిచింది.

# బీఆర్ఎస్ కోటకు గండి..!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఒక టెన్షన్ తీర్చేశారు. ఆమె పార్టీ నుంచి వైదొలగడంతో.. ఇక బీఆర్ఎస్ ఇప్పుడు ఫ్రీ అయిపోయినట్టైంది. కవితకు కూడా ఇది అనుకూల అంశమే అనుకోవాలి.

ఇంతకాలం కవిత.. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ.. ఆ పార్టీ నేతలనే విమర్శిస్తూ ఉండటంతో.. ఆమెపై చాలా నెగెటివ్ కామెంట్స్ వచ్చాయి. సొంత పార్టీపైనే విమర్శలు చేస్తూ.. ప్రత్యర్థి పార్టీలకు ఆమె అవకాశం ఇస్తోంది అనే విమర్శలు కవితపై వచ్చాయి. అదే సమయంలో కవితను గట్టిగా ఎదుర్కొనే విషయంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కూడా.. ఇన్నాళ్లూ బహిరంగ వ్యాఖ్యలు చెయ్యలేకపోయారు. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చెయ్యడంతోనే.. పార్టీ నేతల నుంచే బహిరంగ విమర్శలు మొదలయ్యాయి.

ఇక ఇప్పటి నుంచి కవిత ఏది మాట్లాడినా.. దానికి బీఆర్ఎస్ నుంచి కౌంటర్లు పడటం ఖాయం. ఆమె ఎలాంటి విమర్శలు చేసినా... బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరు. వెంటనే కౌంటర్లు వేసి తీరతారు. తద్వారా.. ఆమె ఆరోపణలకు పెద్దగా క్రెడిబిలిటీ లేదు అనే సంకేతాలు పంపేందుకు ప్రయత్నిస్తారు. ఇలా వారు స్వేచ్ఛగా కౌంటర్లు ఇచ్చేందుకు ఇప్పుడు వీలు కలుగుతోంది. కవిత కూడా ఇప్పటివరకూ.. బలంగా విమర్శలు చెయ్యలేకపోయారు. పార్టీలోనే ఉండటం వల్ల ఆమెకు ఈ అంశం ఒక లక్ష్మణ రేఖలా మారింది. ఆమె.. పార్టీని వీడటంతో.. ఇక స్వేచ్ఛగా కామెంట్స్, విమర్శలు, ఆరోపణలు చెయ్యడానికి వీలు కలుగుతోంది. ఇకపై ఆమె కంటిన్యూగా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసే అవకాశాలున్నాయి. ముఖ్యంగా కేటీఆర్, హరీశ్‌రావును ఆమె మరింతగా టార్గెట్ చెయ్యొచ్చనే విశ్లేషణలు వస్తున్నాయి.

ఇక్కడ బీఆర్ఎస్‌కి మరో కొత్త సమస్య తెరపైకి వస్తోంది. కవిత.. మామూలు నేత కాదు. స్వయంగా పార్టీ అధినేత కూతురు. ఆమెకు పార్టీలో ఏం జరుగుతోందో, ఎప్పుడు ఏమవుతోందో అన్నీ తెలుసు. చరిత్ర మొత్తం తెలుసు. కాబట్టి.. ఆమె ఇకపై ఆ చరిత్రంతా తవ్వుతూ.. విమర్శలు చేస్తూ ఉంటే.. వాటిని ఖండిస్తూ ఉండటం బీఆర్ఎస్‌కి పెద్ద తలనొప్పిలా మారగలదు. అధికార కాంగ్రెస్‌తో పోరు కంటే.. కవితతో పోరు వారికి పెద్ద సమస్య కాగలదనే అంచనాలున్నాయి. కవిత మంచి వక్త. విషయాన్ని సూటిగా సుత్తిలేకుండా చెప్పడంలో దిట్ట. బాగా మాట్లాడగలరు. మీడియాలో తరచూ కనిపిస్తారు. మీడియా కూడా ఆమెకు ప్రయార్టీ ఎక్కువగానే ఇస్తోంది. చెప్పాలంటే.. షర్మిల కంటే.. కవితకు చాలా ఎక్కువగా ప్రయార్టీ లభిస్తోంది.

కవిత వ్యాఖ్యల్ని బీఆర్ఎస్ నేతలు ఖండించకపోతే, అవే నిజం అని ప్రజలు నమ్మే ఛాన్స్ ఉంటుంది. క్రమంగా ఆ విమర్శలు.. కవితకు ప్లస్ అవుతూ, బీఆర్ఎస్‌కి మైనస్ అయ్యే అవకాశాలూ ఉంటాయి. పోనీ వాటిని ఖండించాలంటే.. ఖండించే వారు కూడా ఆ స్థాయి నేతలు అయివుండాలి. పార్టీలో చోటా మోటా నేతలు కౌంటర్లు వేస్తే ఉపయోగం ఉండదు. ఎందుకంటే.. అక్కడున్నది కవిత, కేసీఆర్ కూతురు కాబట్టి. ఆమెకు కేటీఆర్, హరీశ్‌రావు లాంటి వాళ్లు కౌంటర్లు వేసినప్పుడే.. దీటుగా బదులిచ్చినట్లు అవుతుంది.

కవిత విషయంలో కేటీఆర్ మొదటి నుంచి సైలెంటుగా ఉంటున్నారు. దాంతో ఆమె అంతకంతకూ వాయిస్ పెంచి, చివరకు పార్టీ నుంచి బయటకు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇకపై ఆమె చేసే ఆరోపణలకు కేటీఆర్ కౌంటర్ ఇవ్వకపోతే, అది పార్టీని తెలంగాణలో బలహీన పరిచే ప్రమాదం ఉంటుంది. పైగా అది కాంగ్రెస్, బీజేపీకి అనుకూలంగా మారగలదు. ఇప్పటికే కాళేశ్వరంలో హరీశ్‌రావు అవినీతికి పాల్పడ్డారని కవిత చేస్తున్న కామెంట్లతో.. బీఆర్ఎస్‌కి మైనస్ అవ్వగా.. కాంగ్రెస్‌కి ప్లస్ అయ్యింది.

ఇటు ఆదిలాబాద్, నిర్మల్, అటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనూ కవిత వెంట నడిచే నాయకులు కాని, కార్యకర్తలు కాని లేరని అంటున్నారు. జాగృతి సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఆమె వెంట ఉన్న క్యాడర్ కూడా బీఆర్ఎస్‌తోనే కలిసి నడిచేందుకు ఇష్టపడుతున్నట్లు సమాచారం. కొంత మంచిర్యాల ప్రాంతంలో కవిత కొంత పట్టు ఉన్నప్పటికి ప్రస్తుతం పరిణామాలను పరిశీలిస్తే ఆమె వెంట వచ్చేవారె వరుంటారు అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

మొన్నటి వరకు సింగరేణి కార్మిక సంఘమైన టిజిబికె ఎస్ కు గౌరవ అధ్యక్షురాలిగా కవితను పార్టీకి వ్యతిరేకంగా ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆ పదవి నుండి తప్పించి ఆ బాధ్యతలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు అప్పగించారు. ప్రస్తుతం ఆమె సింగరేణిలో మరో కార్మిక సంఘమైన హెచ్ ఎం. ఎస్ కు గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కవిత వెంట ఎందరు నాయకులు, కార్యకర్తలు కలిసి వెళతారు, ఎందరు ఆమె వెంటే ఉంటారన్నది ఉత్కంఠ రేపుతోంది.

# కవిత వెనుక సీఎం

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు-రేవంత్ రెడ్డి కలిసి కుట్రలు పన్నుతున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తుంటే, రేవంత్ వ్యూహంలో భాగంగానే కవిత వ్యవహరిస్తోందని గులాబీ నేతలు ప్రత్యారోపణ చేస్తున్నారు. రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నా, ఇద్దరూ లక్ష్యం చేసుకుంది మాత్రం సీఎం రేవంత్ రెడ్డినే కావడం విశేషం.

భారత రాష్ట్ర సమితిలో అంతర్గత సంక్షోభం రావడానికి సీఎం రేవంత్ రెడ్డినే కారణమని గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. కల్వకుంట్ల కవితను పావుగా వాడుకుని బీఆర్ఎస్‌లో చిచ్చుపెడుతున్నారని చెబుతున్నారు. ఆమె తన పదవికి రాజీనామా చేసి మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రేవంత్ కనుసన్నల్లోనే నడుస్తూ కవిత పార్టీ ముఖ్య నేతలైన హరీశ్ రావు, సంతోష్‌లపై విమర్శలు చేశారని ఆ పార్టీ నేతలు నిరంజన్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వంటి కీలక నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని అంతర్గతంగా బలహీనపరిచి, కాంగ్రెస్ బలపడేలా వ్యూహం పన్నారని, అందులో భాగమే కవిత చేస్తున్న ఆరోపణలని చెబుతున్నారు. ఇదంతా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ పన్నాగంలో భాగమేనని గులాబీ నేతలు చెబుతున్నారు. కవిత తన రాజకీయ జీవితాన్ని పటిష్టం చేసుకోవడానికి రేవంత్ సాయం చేస్తున్నారని, ఇది ఓ రహస్య రాజకీయ ఆపరేషన్‌గా బీఆర్ఎస్ నేతలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చిస్తున్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్‌లో కీలక నేత అయిన హరీశ్ రావును టార్గెట్ చేస్తూ కవిత మాట్లాడటం వెనుక ఉన్న రహస్య ఎజెండా ఇదేనని విశ్లేషిస్తున్నారు.

బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను కవిత వర్గం ఖండిస్తోంది. ఒకే ఫ్లైట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగానే హరీశ్ రావు రేవంత్ రెడ్డికి లొంగిపోయారని కల్వకుంట్ల కవిత నేరుగా ఆరోపణలు చేశారు. ఇది నిజమా కాదా తేల్చి చెప్పాలని అటు హరీశ్ రావును, ఇటు రేవంత్ రెడ్డిని కవిత ప్రశ్నించారు. పార్టీని చీల్చడంలో భాగంగానే తనపై కుట్రలు చేశారని కవిత చెప్పుకొచ్చారు. తన ప్రాబల్యం పెంచుకోవడానికే హరీశ్ రావు పార్టీలో ముఖ్యులైన వారిని టార్గెట్ చేస్తున్నారని, అందులో భాగంగానే కవితను పక్కకు తప్పించారని, రేపో మాపో కేటీఆర్, కేసీఆర్‌లకు కూడా ఈ కుట్రల సెగ తగులుతుందని కవిత వర్గం ఆరోపిస్తోంది. 2018లో హరీశ్ రావు కొద్దిమంది ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీకి తెలియకుండా నిధులు సమకూర్చారని, ఇప్పుడు అదే రీతిలో వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. వై.ఎస్. హయాంలో కూడా పార్టీకి తెలియకుండా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని కలిసి వచ్చారని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న రహస్య ఒప్పందం వల్లే పార్టీలో ఈ సంక్షోభం నెలకొందని కవిత వర్గం ఆరోపిస్తోంది.

అయితే బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక తన పేరు రావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఇలాంటి వారి వెనుక తాను ఉన్నానని చౌకబారు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు అలాంటి అవసరం లేదని అన్న రేవంత్, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ద్వారా వచ్చిన సొమ్ముల పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. అయితే గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్‌లో జరుగుతున్న అంతర్గత పరిణామాలకు బాధ్యులు మీరంటే మీరని అటు బీఆర్ఎస్ నేతలు, ఇటు కవిత వర్గం ఆరోపణలు చేసుకుంటున్నా, సీఎం రేవంత్ రెడ్డి పేరు మధ్యలో రావడం ఒక కొత్త కోణంగా చెప్పవచ్చు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
05.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## ఘనంగా గణపతి పూజలు



**సికింద్రాబాద్, విశాలభారతి:**
సికింద్రాబాద్ సీతాఫల్మండిలో గణనాథునికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. పలు వినాయక మండపాల్లో బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి , నాయకులతో కలిసి పలు మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

## గణపయ్య పూజలో నేతలు



**సికింద్రాబాద్, విశాలభారతి:**
వినాయక చవితి నవరాత్రి పూజలలో భాగంగా గురువారం సీతాఫల్మండి డివిజన్ పరిధి లోని బ్రాహ్మణ బస్తి,ఇందిరా నగర్ రోడ్ నెంబర్ 5, ఉప్పరబస్తీ తదితర ప్రాంతాలలో పూజలు నిర్వహించారు.నాయకులు పలు వినాయక మండపా ల్లో అన్నదానా లలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్,బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ పి స్వరూప గౌడ్, డాక్టర్ ప్రహల్లాద్, ఎన్.ఎస్.అజయ్, లక్ష్మణ,సీతా కుమారి,వేణు,భాస్కర్ గిరి,కనకట్ల హరి, అంబాల రాజేశ్వర్, జక్కన్న బోయిన సంపత్, జంగాల చైతన్య,జగ్గు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్నప్రసాదం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ తన కూతురు మినీషాతో కలిసి పాల్గొన్నారు. వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శివయ్య గౌడ్ మాట్లాడుతూ, “అన్నదానం కన్నా గొప్ప దానం లేదు. ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం అన్నం మాత్రమే కాదు, ఆనందం పంచడం కూడా” అన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీర్వాదాలను పొందారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలి



**హయత్ నగర్, విశాలభారతి:**
నాగోల్,పలు ప్రాంతాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ%ొ% గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యువత ఫిట్నెస్ పై దృష్టి సారించాలి



**కూకట్ పల్లి, విశాలభారతి:**
బాచుపల్లిలోని హరితవనం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ బీస్ట్ వ్యాయామశాలను (జిమ్)ను బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావులతో కలిసి ప్రారంభించచారు. ఈ సందర్భంగా ఐరన్ బీస్ట్ జిమ్ నిర్వాహకుడు సంతోష్ కుమార్ ను అభినందించి.. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్లు తెరవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు బిజీ లైఫ్ దిశగా సాగుతున్నారని ముఖ్యంగా యువత వ్యాయామంపై దృష్టి సారించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శరీర దృఢత్వాన్ని స్థిరపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, హర్ష, వివేక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్ల సమస్య తీర్చడంలో యువత ముందంజ



**తిరుమలగిరి, విశాలభారతి :**
మండలంలోని తొండ గ్రామంలో వీధి లైట్లు వెలుగక చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ సోషల్ మీడియాలో యువత మరియు ఆయా వీధుల ప్రజలు పెట్టటంతో సేవ దృక్పదం కలిగిన యువత ముక్కెర మహేష్. 100 LED(9w) లైట్లు, సాయి బాలాజీ ఎంటర్ ప్రైజెష్ యజమాని,తొండ గ్రామస్తుడు పసుపులేటి వెంకన్న 30 LED (12w)బల్బులు, తల్లోజు భవనాచారి 20 LED(9w) లైట్లు, నీరటి ప్రవీణ్ ఓల్డర్ ఇవ్వటానికి ముందుకు రాగా వీరిని సమన్వయ పరిచి మార్పు సొసైటీ ఆధ్వర్యంలో పైన పేర్కొన్న వారి సహకారంతో పంచాయతీ కార్యదర్శి కి ఇచ్చి బల్బులు వేసి గ్రామంలో ఉన్న చీకటిని తొలగించాలని కోరటం జరిగింది.కార్యక్రమంలో దాతలు పసుపులేటి వెంకన్న, తల్లోజు భవనాచారీ, యువత రమేష్, మహేష్,నరేష్, మధు, రవి, యాదగిరి,గణేష్,గ్రామస్తులు తదితరులు పాగొన్నారు. సమస్య ఉంది అనగానే మంచి మనసు ముందు కొచ్చి సహాయం అందించిన ముక్కెర మహేష్ కి, పసుపులేటి వెంకన్న కి, తల్లోజు భవనచారి కి, నీరటి ప్రవీణ్ కుమార్ కి పోలు మీద ఏర్పాటుకు సహకరించిన మన గ్రామ కార్యదర్శి కి మరియు సిబ్బందికి తొండ గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి
# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) 2025 లో 24వ ర్యాంక్ వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే 13 ర్యాంకుల మెరుగుదల కనిపించింది. ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి దీనికి ప్రధాన కారణాలని ఉపకులపతి అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ గురువారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో పీజేటీ ఏ యూ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది. ఇప్పుడు పనితీరు మెరుగు పరుచుకుని 24 ర్యాంకు సాధించిందని ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ ఏడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. మానవ రహిత వ్యవసాయమే ధ్యేయంగా డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెంపునకు సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ను, సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ పరిశోధనలకు గాను సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ను, అదేవిధంగా సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సిస్టమ్స్ ను, అలాగే బోధన, బోధనేతర సిబ్బంది లో నైపుణ్యాల పెంపుదలకి సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. సామాన్యులకి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వ్యవసాయ విద్యను చేరువ చేయాలన్న ఉద్దేశంతో సీట్లను పెంచి, ఫీజులు తగ్గించామని, వ్యవసాయ కూలీల పిల్లలకు ప్రత్యేక సీట్లు కేటాయించామని జానయ్య వివరించారు. అలాగే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకొని విస్తృత పరిశోధనలు చేపట్టామని జానయ్య తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ICAR), రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు ల నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.

## నృత్యాలతో చూపారులను అలరించిన చిన్నారులు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూరు రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో గురూజీ ప్రణవి ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం, జానపద నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం భరతనాట్యంలో ప్రతిభను కనబరిచిన చిన్నారి క్రితికా రెడ్డి అనంతుల, దుంపల ఊర్వి లకు అసోసియేషన్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో ప్రతిభను వెలికి తీయటమే కాకుండా వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ మహేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ సురేష్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దీపకాంతి అంధకారాన్ని పారదోలుతుంది



**గోశిక సుమతి కరుణాకర్**
**మాజీ ఎంపీటీసీ**

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీలోని కాంప్లెక్స్ నందు గత పది సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోశిక సుమతి పాల్గొని తదనంతరం వారు మాట్లాడుతూ దీపారాధన అంటే దిక్పాలకులతో పావనం చేసి,స్వాగతం పలుకుతూ, ధనం, ధాన్యం, దోషాలు లేకుండా, నరగోష, లేకుండా ఆ భగవంతుడిని, దీపారాధన తో మన వ్యాపార కుటుంబం లో అష్ట ఐశ్వర్యాలు కలగాలని,ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాల ని ప్రార్థన అని అన్నారు. దిపో జ్యోతి: పరం బ్రహ్మ, దీప: సర్వ తమో పహా: దీపేన సాధ్యతే సర్వం సందయదీప్ నమోస్తుతి,అని అన్నారు. దీప కాంతి అంధకారాన్ని ప్రాలదోలుతుందని,దీపం అంటే భగవంతుడితో సమానమన్నారు. అనంతరం మహిళా భక్తుల చేత మహా నైవేద్యం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంప్లెక్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బద్దం లింగారెడ్డి,మస్రం యాదగిరి,గోలి యాదగిరి,విష్ణు,మల్లేష్,గోశిక పాండు,గోశిక స్వామి,లక్ష్మయ్య, సత్యనారాయణ, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మహారాజుకు మహా ప్రసాద నివేదన



**జనగామ, విశాలభారతి:**
వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు జనగామ లోని 18 వ వార్డు లో గల వాసవి కాలనీ ఫేజ్ 2 మహిళలు వారి కాలనీ వినాయకుడికి 106 రకాల ప్రసాదాలను గణనాధుడు కి నైవిద్యంగా సమర్పించడం జరిగింది. గణపతి కి ఇష్టమైన ఉండ్రాళ్ళు, మోదక్ స్వీట్స్ తో పాటు రకరకాల పిండి వంటలు, స్వీట్స్, తృణధాన్యాల గుగ్గిళ్ళు, పులిహోర వంటి ఆహారపదార్థాలు మొత్తం కలుపుకొని 106 రకాల ప్రసాదాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేసి ఆ గణనాధుడికి నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి భాగ్యమ్మ, పుష్పరాణి, షాలిని, నళిని, నిర్మల, రజనీ,శిరీష, స్వప్న రాథోడ్, సుమ, అండాలు ,కళ్యాణి, కమల, జ్యోతి, లక్ష్మి , గిరిజ ,నీరజ, పావని మరియు కాలనీ వాసులు అందరూ భక్తిశ్రద్ధల తో ఉత్సాహంగా పాలుగొన్నారు.

## వృక్షాలని రక్షిస్తే వృక్షాలు మనల్ని రక్షిస్తాయి

**మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి**



**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలో100,రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 20,వార్డు ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులతో కలిసి సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు మరియు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి మొక్కలు నాటడం జరిగినది. తదనంతరం వారు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితహ వృక్షాన్ని మనము రక్షిస్తే. వృక్షాలు మనల్ని కాపాడతాయని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు.విద్యార్థులలో ప్లాస్టిక్ నిషేధం గురించి వారిలో ఉన్న అవగాహనని గుర్తించారు.కరువుకాలం సంభవిస్తుందంటే వృక్షాలను పెంచకపోవడం వలన కరువు అనేది ఏర్పడుతున్నదని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.నాటడమే కాకుండా పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయములో వార్డు ఆఫీసర్లకు బిల్ కలెక్టర్లకు ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో సీడీఎంఏ జేడీ నారాయణ రావు మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్,ట్రేడ్ లైన్స్,వాటర్ టాక్స్,గురించి సంబంధించిన అధికారులతో ఆర్ పి లతో సమావేశంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య,యస్ ఐ హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్,జవాన్ నరసింహ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
05.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

# నిమర్జన కేంద్రాలు పరిశీలించిన కమిషనర్



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని గణేష్ నిమర్జన కేంద్రాలు అయిన పీరంచేరువు మరియు ఇసా రివర్ కిస్మత్ పూర్ యందు కమీషనర్ నిమర్జన ప్రక్రియను పరిశీలించి అధికారులకు అవసరమగు సలహాలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో RO K. శివ కుమార్, I/c. S.I G. వెంకట్ రెడ్డి, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# గణనాధుని దర్శించుకున్న మహేశ్వరం డీసీపీ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు అందరు సహకరించాలని మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండలంలోని గ్రామాలలో నెలకొల్పిన వినాయక మండపాలను మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపి కెపివి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నందివనపర్తి లోని అమ్మోరు తోట కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించిన డిసిపికి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత సాంస్కృతి సాంప్రదాయాలకు వినాయక ఉత్సవాలు ప్రతీక అన్నారు. వినాయక ఉత్సవాల ద్వారా యువత లో ఐక్యత సమానత్వం ఆధ్యాత్మిక చింతన పెంపొంది సన్మార్గంలో నడిచే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. యాచారం మండలంలో సందర్శించిన మండపాలన్ని నియమనిబంధనలు పాటిస్తూ ప్రశాంతం వాతావరణాల్లో ఏర్పాటు చేశారని కొనియాడారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజేలు వాడకుండా, సాంప్రదాయ వాయిద్యాలతో మంచి వాతావరణాన్నిలో నిమజ్జనాలు చేయాలని కోరారు. జాగ్రత్తలు తప్పక పాటించాలని చిన్నపిల్లలను నిమజ్జనం ఉత్సవాల సమయంలో విద్యుత్తు సంబంధించిన అప్రమత్తత తప్పనిసరి అన్నారు.

# అరగంటలో వస్తానని వెళ్లి.. శవమై

**విశాలభారతి, జవహర్ నగర్:**



అరగంటలో వస్తానని.. శవమై కనిపించిన తల్లి. 2వ తేదీన మిస్ అయిన ఓ మహిళ 4న శవమై కనిపించిన ఘటన జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిగడ్డ ముత్యాలమ్మ టెంపుల్ సమీపంలో ఉండె మణెమ్మ (37) అనే మహిళ మంగళవారం రాత్రి 8 గంటలకు తన కూతురు అనితకు భయటకు వెళ్లి అరగంటలో వస్తానని చెప్పి తిరిగి రాలేదు. దానితో అనిత తన బంధువులతో కలిసి పరిసర ప్రాంతాలు అన్ని చోట్ల వెతికి ఆరాతీసింది. అయినా ఆమె ఆచూకి తెలియలేదు. దానితో బుధవారం 10:30 గంటలకు తన అమ్మ కనిపించడంలేదని జవహర్ [illegible] నమోదు చేసుకున్న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాయంత్రం సమయంలో కాప్రా, సాకేత్ టవర్స్ సమీపంలోని చెట్ల పొదల్లో నుండి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేయగా చనిపోయింది మణెమ్మగా గుర్తించి, మణెమ్మ ఎలా చనిపోయింది, ఎవరు చంపారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# గణనాధుని దర్శించుకున్న మహేశ్వరం డీసీపీ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని శాంతిభద్రతలకు అందరు సహకరించాలని మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండలంలోని గ్రామాలలో నెలకొల్పిన వినాయక మండపాలను మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపి కెపివి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నందివనపర్తి లోని అమ్మోరు తోట కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని సందర్శించిన డిసిపికి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత సాంస్కృతి సాంప్రదాయాలకు వినాయక ఉత్సవాలు ప్రతీక అన్నారు. వినాయక ఉత్సవాల ద్వారా యువత లో ఐక్యత సమానత్వం ఆధ్యాత్మిక చింతన పెంపొంది సన్మార్గంలో నడిచే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజేలు వాడకుండా, సాంప్రదాయ వాయిద్యాలతో మంచి వాతావరణాన్నిలో నిమజ్జనాలు చేయాలని కోరారు. జాగ్రత్తలు తప్పక పాటించాలని చిన్నపిల్లలను నిమజ్జనం ఉత్సవాల సమయంలో విద్యుత్తు సంబంధించిన అప్రమత్తత తప్పనిసరి అన్నారు.

# గణనాధుని దర్శించుకున్న మహిళలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్లికార్జున నగర్, నోబెల్ మెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహా గణనాథుని కాలనీ మహిళా మణులు దర్శించుకుని గురువారం సాయంత్రం మహిళ మణులతో కుంకుమార్చన కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్‌గా సుధారాణి

**కూకట్ పల్లి విశాలభారతి:**



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

# గణేశుని నిమజ్జనం వైభవంగా

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గణేశుని నిమజ్జన కార్యక్రమం రంగరంగ వైభవంగా జరిగింది. పూలతో అలంకరించిన గణనాథుడు గ్రామ వీధులలో ప్రదర్శనగా భక్తులను ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా జరిగిన లడ్డూ వేలంలో కనబోయిన సంతోష కుటుంబం 27,000 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. వేలంపాటలలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిమజ్జన యాత్రలో యాదవ సంఘం సభ్యులు, గ్రామ యువతీయువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని డప్పు, డోలు, కోలాటాలతో ఉత్సాహంగా గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లారు.





# అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమల కాలనీ, బంజర కాలనీ, గుడాల బస్తి, కాస్ బాగ్, రాఘవేంద్ర కాలనీ, రామకృష్ణ నగర్ లో గల పలు గణేష్ మండపాలను దర్శించి గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా వారు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆ గణనాథుని దీవెనలు ఎల్లవేళలా ప్రతిఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమం లో వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, భాజపా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, నాయకులు జనార్ధన్, సంగిశెట్టి లక్ష్మణ్ తో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి



**తొర్రూరు, విశాలభారతి:**
లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసి) రాష్ట్ర కన్వీనర్లు భూక్య జై సింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, విఎన్ నాయక్ పోరిక లు కోరారు. సుప్రీం కోర్టులో లంబాడీలపై కొయ, గోండు నాయకులు వేసిన కేసుకు నిరసనగా ఈనెల 9న హన్మకొండలో ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పదివేల మంది లంబాడీలు కలిసి శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా, సుగాలి కులాలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు కుట్ర చేస్తున్నారని, రాష్ట్ర విభజన తర్వాత లంబాడి, సుగాలి, బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం విటిషన్ వేశారని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కనీస అవగాహన లేని నాయకులు సోయం బాబురావు, తెల్లం వెంకటరావు అని విమర్శించారు. లంబాడీల వల్ల హక్కులు కోల్పోతున్నామని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఏజెన్సీ ఏరియాలో వంద శాతం ఏజెన్సీలకే ఉద్యోగాలు కల్పించే జీవో 3 సుప్రీంకోర్టు కొట్టి వేస్తే ఎన్నడూ కూడా ఈ ఆదివాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేదని, ఆ జీవో పునర్దించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టులను ఆశ్రమించింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కొంతమంది స్వార్థపరులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో లంబాడి బంజారాలు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ కో కన్వీనర్ బానోత్ వెంకన్న నాయక్, నాయకులు ధరావత్ కిషన్ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, మాలోత్ కాలు నాయక్, ధరావత్ భీమా నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, ధరావత్ నెహ్రు నాయక్, డివో శంకర్, భానోత్ రెడ్యా నాయక్, జాటోత్ స్వామి నాయక్, ధరావత్ బాలు నాయక్, భోజు నాయక్, ఎం. బాబురావు, జాటోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో వారి మండపంలో అదేవిధంగా డివిజన్ పరిధిలోని బాబురెడ్డి నగర్ మైలార్దేవ్ పల్లి విలేజ్ లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ మరియు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేయడం జరిగింది. ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలరాజు, రావుల భాస్కర్, సుభాష్ బిరాదర్, నవారు మురళీధర్ రెడ్డి, సత్యం యాదవ్, ఉడుత లక్ష్మీ, నాగమణి, శ్రీకాంత్ రెడ్డి, చేనప్ప, సదానంద, సంజయ్, మల్లికార్జున్, శివ, నారాయణ, విశాల్ వినయ్ యాదవ్, డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం....

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి సర్వీస్ రోడ్డు బస్ స్టాప్ సమీపంలో నీటి గుంత లో ఒక గుర్తు తెలియని 65 సంవత్సరాలు కలిగిన మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ సర్వీస్ రోడ్డు నందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కనిపించినట్లు స్థానిక ప్రజల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా అతని వ్యక్తిగత



విషయాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించడం జరిగిందని మృతుడి ని ఎవరైనా గుర్తించగలిగితే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్లకు 8712662640, ఐ ఓ ఎస్ ఐ పి జి నరసింహ 8712662284 లకు సంప్రదించగలరని కోరారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

**తొర్రూర్, విశాలభారతి:**
తొర్రూర్ మండలంలోని సోమారం గ్రామంలో గురువారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సోమరం గ్రామంలో జరిగిన అన్నదానంలో పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, కుమార్తె కాకిరాల దుర్గ భవాని, దిలీప్, కాకిరాల అమృత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన వేడుకకు ముఖ్యఅతిథిగా తోరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నదానం చేస్తే మహా పుణ్యం అని అభివర్ణించారు. ఈ సందర్భంగా కాకిరాల హరి ప్రసాదరావు మాట్లాడుతూ మా తల్లి కాకిరాల అనసూర్యమ్మ జ్ఞాపకార్థం సొంత గ్రామ ప్రజలకు మనుమడు మనమరాలైన దుర్గ భవాని, అమృత్ కుమార్ సొంతంగా టిఫిన్ బాక్సులను అందజేశారని హరిప్రసాద్ తెలిపారు. గ్రామంలో ఇంకా మరిన్ని సేవలు చేసే భాగ్యాన్ని గణపతి



అందించాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలు రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గ్రామ ప్రజలకు దీవెనలు అందించాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ మాజీ సర్పంచ్ సంపత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాతగా శ్రీమతి మొగిలి కర్ణ, ముచ్చగిరి కుమారుడు అక్షయ్ మొగిలి కృష్ణ మొగిలి పద్మ కుటుంబ సభ్యులతో ముందుకు వచ్చి అన్నదానం చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, యువజన నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ %-% “అన్నదానం కన్నా గొప్ప దానం లేదు. మొగిలి ముచ్చగిరి చేసిన అన్నదాన కార్యక్రమం గ్రామ ప్రజలుఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.





# వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

## డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ విశాలభారతి:**
వినాయక నిమజ్జనం సందర్భంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు కొలను ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడ్డాయని GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా ఆ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి ప్రతి భక్తుడు సౌకర్యవంతంగా, నిరభ్యంతరంగా నిమజ్జనం పూర్తి చేయగలిగేలా సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శుభ్రత & భద్రతా చర్యలు చెరువు పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి, భక్తుల రాకపోకలకు అనువుగా మార్గాలను సిద్ధం చేశామని అన్నారు. పోలీసు శాఖ సహకారం ట్రాఫిక్, క్యూలైన్, భద్రతా చర్యల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలుగా ఉన్నారని అన్నారు. ప్రథమ చికిత్స & డ్రింకింగ్ వాటర్ అవసరమైన చోట్ల తాగునీటి సదుపాయాలు, ప్రథమ చికిత్స సెంటర్లు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి రామేశ్వర్, గుండె కిరణ్ కుమార్, జవాన్ శ్రీనివాసరావు, SFAలు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**తిరుమలగిరి, విశాలభారతి:**
తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం నాడు గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు భక్తులు వ్యాపారులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా వివిధ రూపాల ద్వారా పూజల అందుకున్న ఘననాడునికి ట్రా క్టర్ పై ప్రత్యేక అలంకరణతో అలంకరించి గణనాథుని ట్రాక్టర్ పై నేలగొలిపి పూలతో అలంకరించి భక్తులు కోలాటాలు నృత్యాలు డప్పు చప్పులతో ఊరేగింపుగా తిరుమలగిరి క్రాస్ రోడ్ నుండి పాతబస్తీ వరకు తీసుకువెళ్లి స్థానిక సద్దుల చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘాలతో పాటు భక్తులకు ఇబ్బంది కలగకుండా తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు అలాగే మున్సిపల్ కమిషనర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. చెరువు వద్ద పాటు పిల్లలను ఎవరిని వెళ్ళనీయకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణతో పాటు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.



# డీజేలకు అనుమతి లేదు

**ఆర్మూర్, విశాలభారతి:**
డీజే లకు అనుమతి లేదని వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని ఆర్మూర్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జక్రాన్ పల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి శివారులో ఇంద్రనగర్ కాలని లో గురువారం వినాయక నిమజ్జనం చేసేందుకు వెళుతున్న డీజే లను ఆర్మూర్లో మూడు, బ్రాహ్మణపల్లి లో ఒకటి సీజ్ చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసుకొని డీజేలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

# గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతి యుతంగా జరుపుకోవాలని



ఆర్మూర్, విశాలభారతి: గణేష్ నిమజ్జోత్సవ శోభయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలని నిజామాబాద్ సి పి సాయి చైతన్య ఒక ప్రకటన తెలిపారు. శోభాయాత్ర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని డివిజన్లో దాదాపు 1300 మందికిపైగా పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. శోభాయాత్రలో నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఆడియో సిస్టం నిర్ణీత స్థాయిలో ఉపయోగించి, డీజే లను పెట్టవద్దని అన్నారు, యువకులు మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొంటే చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712759700 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సిపి తెలిపారు.

# గణనాథుని దర్శించుకున్న మహిళలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్లికార్జున నగర్, నోబెల్ మెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహా గణనాథుని కాలనీ మహిళా మణులు దర్శించుకుని గురువారం సాయంత్రం మహిళ మణులతో కుంకుమార్చన కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రగిరి ఎల్లయ్య పుట్టినరోజు

**సికింద్రాబాద్, విశాలభారతి:**
నామాలగుండు గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ సీనియర్ అధ్యక్షుడైన చంద్రగిరి ఎల్లయ్య 84వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూరి.అశోక్ , ఎ ర్రబోయిన మల్లేష్ , రవీందర్ , రాజలింగం , వెంపటి. వివేక్, శ్రీకాంత్ , ముద్రగడ. గిరిధర్ , కూర మల్లికార్జున్, రజనీకాంత్ లు



# ఈశ్రమ్ కార్డు అవగాహన కార్యక్రమం



## సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
కార్మిక సోదరులు అసంఘటిత సంఘటనలు జరిగినప్పుడు కార్మికులందరగా ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై కేంద్ర కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఇశ్రమ్ కార్డు యొక్క ప్రయోజనాలను పొందాలని ఉద్దేశంతో అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఈశ్రమ్ కార్డ్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మీర హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ నందు గురువారం బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈశ్రమ్ కార్డ్ అవగాహన కార్యక్రమం ను ప్రతి ఒక్క కార్మిక సోదరులు సామాజిక భద్రత కొరకు ఈ శ్రమ్ కార్డు పొందటం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు.
ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే వారి నామిని కి రెండు లక్షల రూపాయల బీమా వస్తుందని అలాగే గృహిణి గర్భిణిగా ఉన్న ట్లయితే గృహ నిర్మాణం చేసుకొనుట కొరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం లభిస్తుందని ఉన్నారు.
కార్మికులు ప్రమాదంలో గాయపడితే లక్ష రూపాయలు హాస్పిటల్ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం లభిస్తుందని ఇలాగే అనేక సదుపాయాలకు ఈ శ్రమ్ కార్డు ద్వారా ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని కావున ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ప్రతి కార్మికుడికి ఈ కార్డు యొక్క ఈ ప్రయోజనాలను గుర్తు చేయాలనీ కోరారు, అలాగే గడ్డి అన్నారం పండ్ల మార్కెట్లో పని చేస్తున్న అభిమానులకి కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేకపోవడం, వర్షం వస్తే కూర్చోవడానికి కార్మికుల కోసం కనీస ఒక గృహం కూడా లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు, పండ్ల మార్కెట్లో ఉన్నటువంటి అధికారులు తక్షణమే స్పందించి హమాలీ కార్మికుల కోసం ఒక వసతి గృహం తో పాటు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబ ఓర్ ఆఫీసర్ ప్రమీల,సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, బిఓసి రంగారెడ్డి
జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, డావుల రాములు, బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ అధ్యక్షులు షరీఫ్, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, కోశాధికారి పోషయ్య తో పాటు హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సారా పానకం ధ్వంసం



## ఎస్సై ఊర సృజన్ కుమార్

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రంలోని పడమటి ఇంటి తండా(డి)కు చెందిన గుగులోతు సక్రి భర్త సక్రు అనే వ్యక్తి తన ఇంటిలో సారా పానకం ఏర్పాటు చేసి సారా తయారీకి పాల్పడుతున్నారని, తెలియగానే, దేవరప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ తక్షణమే తమ సిబ్బందితో కలిసి ఇంటి వారి వద్దకు వెళ్లి సారా పానకం 20 లీటర్లు పానకం ధ్వంసం చేయడం జరిగింది. తదనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి ఎక్సైజ్ శాఖ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. అదేవిధంగా పొట్టి గుట్ట తండా కు చెందిన సునావత్ శీను తండ్రి నరసింహ అనే వ్యక్తి అతని యొక్క డాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేయనైనది. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి నేర రహితమైన చర్యలకు ఎవరైనా పాటుపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకేష్, గౌస్, పాషా,లు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి కాలనీలో హెూమం



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలంలోని దుర్గాదేవి కాలనీలో ఏర్పాటుచేసిన హెూమంలో భక్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే వినాయకుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ యొక్క వినాయక ఉత్సవాలు నిర్వహించడం హిందూ సాంప్రదాయంలో ఒక భాగం అని ఇలా వినాయక నవరాత్రులు నిర్వహించడంలో అందరూ ఏకమై ఆనందోత్సవాలతో ఈ యొక్క పండుగను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతోపాటు కాలనీలో యొక్క వినాయక స్వామివారిని దర్శించుకున్నారు.

# 12 సంవత్సరాల బాలుడు అదృశ్యం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ లోని కుంట్లూర్ రోడ్డు సమీపంలో సుమారు 12 సంవత్సరాల వయసు కలిగిన బాలుడు సంచరిస్తూ ఉన్నట్లు పోలీసులు గుర్తించడం జరిగిందని హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కుంట్లూరు రోడ్ లో ఒక బాలుడు మానసికంగా అస్థిరంగా కనిపిస్తూ సంచరిస్తున్నారని పోలీస్ లు గుర్తించి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది,ప్రస్తుతం ఆ బాలుడు స్టేషన్ వద్ద సురక్షితంగా ఉన్నాడని బాలుడి ఆచూకీ తెలిసినవారు తల్లి ఓదండ్రులు బంధువులు గుర్తించగలిగితే వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ 8712662640 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

# గణపతి పూజలో భక్తులు



**సికింద్రాబాద్, విశాలభారతి:**
గణపతి పూజలు వారాసిగూడలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద భక్తులకు క్యాప్సిన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులతో పాటు స్థానికులకు డాక్టర్ విఘ్నేష్ ఉచితంగా పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి.
భక్తులకు లన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు కాలేశ్వర్ రావు, హరీశ్, నవీన్, ప్రవీణ్, సందీప్, చింటు, శ్రీకాంత్, శ్రీధర్, కిరణ్, బబ్లూ, బన్నీ తదితరులు పాల్గొన్నారు. స్కార్పియన్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నాయకులు దేశబోయిన నర్సింగ్ రావు, మేకల సారంగపాణిలు పూజలు చేశారు. పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండ పంలో గంగపుత్ర సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దేశబోయిన నర్సింగ్‌రావు, కాషబోయిన బలరాం, పూస రాజ్‌కుమార్,అంబటి రమేశ్,చల్లూరి సంజీవ్, ముద్రగడ శివకుమార్,కూర శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామం ఉన్నటువంటి పలు గణనాథులను దర్శించుకుని అనంతరం బీసీ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి మహా గణనాధుని దర్శించుకొని గ్రామ మహిళ మణులకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి చీరలను కానుకగా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో గ్రామ ప్రజలు యువకులు మహిళామణులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆ మహా గణనాధుని పూజించడం జరుగుతుందని అన్నారు, ఆ గణనాథుని ఆశీర్వాదం అనాజ్ పూర్ గ్రామ ప్రజలపై ఉంచి పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధునికి ప్రత్యేక పూజలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనాజ్ పూర్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మహానంది అవార్డును గెలుచుకున్న మేకప్ ఆర్టిస్ట్



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన, ఫౌండర్ మేకప్ ఆర్టిస్ట్ రుద్రోజు స్వాతి భర్త రుద్రోజు ప్రదీప్ కుమార్ ది పవర్ ఆఫ్ ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఓలిఫైర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన బ్యూటీషియన్ కాంటెస్ట్ లో మహానంది అవార్డును అందుకున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.